నమస్తే తెలంగాణ
www.ntnews.com

# రిగ్గింగుల చరిత్ర నాది

- ఎస్పీ కారును గుద్దేసి.. దాడికి ప్రయత్నించా..
- ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు పిచ్చి సన్నాసులు
- అధికారంలోకి వస్తే పోలీసు సిబ్బంది అంతు చూస్తాం
- ఎన్టీవీ క్వశ్చన్ అవర్‌లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి



హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): మున్సిపల్ ఎన్నికల నుంచి రిగ్గింగులు చేసి గెలిచిన చరిత్ర తనదని సంగారెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి నిస్సిగ్గుగా, బాహాటంగా చెప్పుకున్నారు. ఆయన బుధవారం ఎన్టీవీ క్వశ్చన్ అవర్ కార్యక్రమంలో పాల్గొని తన మనసులో మాటలు బయటపెట్టారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెట్టిన ఐపీఎస్, ఐఏఎస్‌ల లిస్టు తమ దగ్గర ఉన్నదని అధికారంలోకి రాగానే ఎవ్వరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. 'ఇకనైనా తెలివి తెచ్చుకోండ్రా పిచ్చి సన్నాసుల్లారా' అంటూ అనుచితంగా వ్యాఖ్యానించారు. 1995 మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి సపోర్టుగా పోలీసులు రిగ్గింగ్ చేస్తే.. వాళ్లను కొట్టి, తిరిగి తాము రిగ్గింగ్ చేసి గెలిచినట్టు వెల్లడించారు. మరో మున్సిపల్ ఎన్నికల్లో తాను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కారునే గుద్దేసి.. ఆయనపై దాడి చేయడానికి ప్రయత్నించానని తన రౌడీయిజాన్ని మరోసారి బయటపెట్టుకున్నారు. అధికారంలోకి వస్తే ఐపీఎస్‌లను, ఐఏఎస్‌లను బెదిరించే స్వేచ్ఛ కూడా లేదా అంటూ విలేకరులను ఎదురు ప్రశ్నించారు. డీఎస్పీలు, ఎస్సైలు, సీఐలు, కానిస్టేబుళ్ల అంతుచూస్తామని హెచ్చరించారు.

### టికెట్లు రానోళ్లే నిందలేస్తున్నరు..

కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థులకు ఓడిపోయే చోట్ల మాత్రమే టికెట్లు ఇచ్చిందని, గెలిచేచోట రెడ్డి కులస్తులకు ఇచ్చుకున్నారని జర్నలిస్టులు ప్రశ్నించగా.. జగ్గారెడ్డి నీళ్లు నమిలారు. ఏ బీసీ నాయకుడు కూడా అసంతృప్తితో లేడని అంటూనే.. టికెట్లు దక్కనివారే తమపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీలో సీఎం కావాలని చాలా మందికి ఉంటుంది. అడిగితే.. తొక్కుడు తొక్కి పడేస్తారు' అంటూ అధిష్ఠానం నియంతృత్వ విధానాన్ని వెల్లడించారు. తెలంగాణ సీఎం విషయంలో రాహుల్ గాంధీ చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు.

### మాది అత్తా కోడళ్ల పంచాయితీ

పీసీసీ అధ్యక్ష పదవిని చేపట్టిన రేవంత్‌తో మూడు నెలల వరకూ వివాదం ఉందని.. ఎన్నికల వేళ కాంగ్రెస్ నేతలంతా ఎలాంటి విభేదాలు లేకుండా కలిసిపోయామని జగ్గారెడ్డి చెప్పారు. మరో వైపు దామోదర్ రాజనర్సింహది తనది అత్తా కోడళ్ల పంచాయితీ అని అన్నారు చాలాసార్లు ఆవేశంగా మాట్లాడానని.. పార్టీకి రాజీనామా చేస్తానని ఎన్నడూ బెదిరించలేదని అన్నారు. వైఎస్ హయాంలో మంత్రి పదవి వచ్చే అవకాశం ఉండేదని, ఇప్పుడు తమ పార్టీ అధికారంలోకి వస్తే తనకు మంత్రి పదవి వస్తదనే ఆలోచన కూడా లేదని అన్నారు.

# 82 ఏండ్ల వయసులో కాలేజీకి!

లక్నో, నవంబర్ 15: సంగీతం పట్ల ఎనలేని ఆసక్తి.. 82ఏండ్ల రిటైర్డ్ ఇంజినీర్‌ను కాలేజీలో చేరేట్టు చేసింది. మ్యూజిక్‌లో పీహెచ్‌డీ పూర్తిచేయాలన్న కలను సాకారం చేసుకునేందుకు ఉత్తరప్రదేశ్‌లోని బాలియాకు చెందిన రిటైర్డ్ ఇంజినీర్ జగదీశ్ ప్రసాద్ శర్మ (82) కాలేజీ బాట పట్టారు. ఇక్కడి టౌన్ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నారు. 'చిన్నప్పట్నుంచీ సంగీతమంటే ఎంతో ఇష్టం. పరిస్థితులు అనుకూలించక ఈ రంగంలోకి వెళ్లలేకపోయా' అని చెప్పారు. వయసు పెరిగినా, చిన్నప్పటి హాబీస్ అలానే కొనసాగుతున్నాయని చెప్పారు. సంగీతం పట్ల జగదీశ్ శర్మ చూపుతున్న శ్రద్ధను కాలేజీ మ్యూజిక్ ప్రొఫెసర్ అరవింద్ ఉపాధ్యాయ ప్రశంసించారు. సహ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిందన్నారు.



# దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

- భయంతో కిందకు దూకిన ప్రయాణికులు
- నలుగురికి స్వల్ప గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 15: దేశంలో మరో రైలు ప్రమాదం జరిగింది. దర్భంగా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. యూపీలోని ఇటావాలో న్యూఢిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లోని మూడు బోగీలు బుధవారం సాయంత్రం మంటల్లో చిక్కుకున్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఎవరూ మృతి చెందలేదని ఇటావా ఎస్పీ సంజయ్ కుమార్ తెలిపారు. రైల్వే సీపీఆర్ఓ హిమాన్షు ఉపాధ్యాయ్ కథనం ప్రకారం.. న్యూఢిల్లీ నుంచి బీహార్‌లోని దర్భంగాకు వెళుతుండగా.. సాయంత్రం 5.30 గంటలకు ఈటావాకు సమీపంలోని సరయ్ భోపట్ జంక్షన్ వద్ద ఎస్-1 కోచ్ నుంచి పొగ వస్తున్న విషయాన్ని గమనించిన గార్డు రైలును ఆపారు. అప్పటికే బోగీల్లో మంటలు వ్యాపిస్తుండటాన్ని గమనించి ప్రయాణికులంతా భయంతో కిందకు దిగారు. వారు దిగిన కొద్ది సేపటికి మంటలు మరింత పెద్దవై ఒక బోగీ పూర్తిగా దగ్ధమైంది. మరో రెండు బోగీలు కూడా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో పలువురి లగేజీ మంటల్లో కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉంటాయని అనుమానిస్తున్నట్టు ఆయన చెప్పారు.

# నాన్ ఏసీ ప్రయాణికులే ఎక్కువ

న్యూఢిల్లీ: దేశంలోని రైలు ప్రయాణికుల్లో 95.3 శాతం జనరల్, స్లీపర్ క్లాసుల్లోనే ప్రయాణిస్తున్నారు. కేవలం 4.7 శాతం మాత్రమే ఏసీ కోచ్‌ల్లో వెళుతున్నారు. ఈ విషయాన్ని రైల్వే శాఖ విడుదల చేసిన డాటా వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు దేశంలో 390.2 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. గతేడాది ఇదే కాలానికి నమోదైన 349.1 కోట్లతో పోలిస్తే 41.1 కోట్లు (11.7 శాతం) అధికం. ఈ ప్రయాణికులలో కూడా జనరల్, స్లీపర్ క్లాస్ ప్రయాణికులే ఎక్కువ. ఈ ఏడాది ఏడు నెలల్లో 390.2 కోట్ల మంది ప్రయాణం చేయగా, అందులో 372 కోట్ల మంది నాన్ ఏసీ కోచ్‌ల్లోనూ, కేవలం 18.2 కోట్ల మంది మాత్రమే ఏసీ కోచ్‌ల్లో ప్రయాణించారు.

# తనిఖీల్లో దొరికిన సొత్తు 577 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 9 నుంచి బుధవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.577.32 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు మొత్తం రూ.5.51 కోట్ల విలువైన మద్యం, నగదు, బంగారు ఆభరణాలు, డ్రగ్స్, ఇతర ఉచితాలను సీజ్ చేశారు. వీటిలో రూ.200 కోట్ల నగదు, రూ.88.81 కోట్ల విలువైన మద్యం, రూ.32.64 కోట్ల విలువైన మత్తు పదార్థాలు, రూ.178.83 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.77.01 కోట్ల విలువైన ఉచితాలు పట్టుబడినట్టు అధికారులు వివరించారు.

# ఖైదీలు సెల్‌ఫోన్ వాడితే మూడేండ్ల జైలు!

న్యూఢిల్లీ, నవంబర్ 15: జైల్లో ఖైదీ సెల్ ఫోన్ లేదా ఇతర కమ్యూనికేషన్ పరికరాలు కలిగి ఉంటే అతడికి మూడేండ్ల జైలు శిక్ష విధించొచ్చని కేంద్ర ముసాయిదా చట్టం ప్రతిపాదించింది. ఎలక్ట్రానిక్ ట్రాకింగ్ పరికరాలు ధరించడానికి అంగీకరించిన వారికి సెలవు ఇవొచ్చని సూచించింది. ఈ పరికరం ద్వారా అతడి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, ఒకవేళ ఉల్లంఘనలకు పాల్పడితే సెలవు రద్దుతోపాటు భవిష్యత్‌లో సెలవు ఇవ్వకూడదని కోరింది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 3) FIR No:79/2011 Police Station: CCS Hyderabad (No Chargesheet filed/Not Charged) | shown as A-4<br>U/s.324,147, 148,324,382 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. T.Harish Rao show as A-4. | | | |
| 11 | 35-NARAYANKHED | MAHAREDDY BHUPAL REDDY | 1. Private Complaint CNo:14 of 2023 Additional Judical Magistrate of First Class Sangareddy | 500, 501, R/W 34 IPC Allegation of defamation<br>Appeal/ application for revision has been filed against the proceedings with vide CRLP No:3884 of 2023 | CC No:849/13 Metropolitan Magistrate for Railways, Secunderabad orders dated 28.06. 2013 | U/s.147 and 145(b) R/w Railway Act Allegation of nuisance and refusing to leave the railway premises during Telangana Agitation. Imposed to pay fine of Rs. 600/- |
| 12 | 36-ANDHOLE | KRANTHI KIRAN CHANTI | Cr.No:385 of 2012 P.S. Bowenpally Secunderabad CC.No:2805 of 2016, Secunderabad Dated: 22.09.2023 | U/s. 384,420,468, 471,500, 501-b,506 r/w 120B IPC<br>Publication of News item against the defector complainant. | -Nil- | -Nil- |
| 13 | 37-NARSAPUR | VAKITI SUNITHA | 1) FIR No. 92/2018 CC No: 82/2021 Judicial First Class Magistrate Court, Narsapur<br>2) FIR No. 115/2018 CC.No:25/2023 Special Judicial First Class Magistrate Court for Excise Magistrate, Hyderabad<br>3) FIR No. 141/2018 CC No: 270/2020 Judicial First Class Magistrate Court, Narsapur<br>4) FIR No. 36/2018 CC No: 52/2020 Special Judicial Magistrate of I Class(Mobile) Court, Medak<br>5) FIR No. 241/2018 STC.No: 278/2020 Judicial First Class Magistrate Court, Narsapur | U/s. S.171(E)IPC, S.123(i) of Representation of People Act Allegations of Bribery & Corrupt Practices<br>U/s 341,188, 504,506 IPC Allegation of wrongful restraint, disobedience, insult to provoke breach of peace & criminal intimidation<br>U/s.341,353 IPC Allegation of wrongful restraint & assault on public servants by several persons.<br>U/s.341,290 IPC Allegation of wrongful Restrain and public nuisance<br>U/s.188 of IPC Allegation of Disobedience to order duly promulgated by public servant | -Nil- | -Nil- |
| 14 | 40-PATANCHERU | GUDEM MAHIPAL REDDY | -Nil- | -Nil- | C.C.No: 320/2015 Hon'ble Additional Judical First Class Magistrate at Sangareddy Issued orders for conviction on dated: 10.12.2015 | Sec.447, 342,504, 506 &386 IPC 447 IPC-(Tess pass)-fine of Rs. 500/- in default to under simple imprisonment of one month 342 IPC (wrongful confinement) simple imprisonment for a period of Six months 504 IPC (Intentional insult with intent to provoke breach of peace) simple imprisonment for a period of one year.506IPC(Criminalintimidation) simple imprisonment for a period of two years & 386 IPC--(Extortion by putting a person in fear of death or grievous hurt)-simple imprisonment for a period of two years and six months.Conviction and sentence was quashed by Hon'ble High Court vide Criminal petition |